# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఫిబ్రవరి 24, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## 'టీజీ'పై నేడో, రేపో నోటిఫికేషన్




**హైదరాబాద్:** కొత్త వాహనాలకు రిజిస్ట్రేషన్ కోడ్ మారనుంది. ప్రస్తుతం 'టీఎస్' కోడ్‌తో రిజిస్ట్రేషన్ చేస్తుండగా ఇక 'టీజీ'గా మారనుంది. ఈ మేరకు కేంద్రం నేడో, రేపో గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఆ వెంటనే రాష్ట్ర రవాణాశాఖ ఉత్తర్వులు జారీ చేస్తుంది. అనంతరం కొత్త కోడ్‌తో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ కోడ్‌ను టీజీగా మార్చాలని నిర్ణయించింది. కేంద్రానికి ఈ నెల 5న లేఖ రాసింది. రవాణాశాఖ సంయుక్త కమిషనర్ పాండురంగనాయక్ దిల్లీ వెళ్లి ఉన్నతాధికారులను కలవగా ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ మార్పు కొత్త వాహనాలకే అమలుచేయాలనీ, పాత వాహనాలకు గతరిజిస్ట్రేషన్ కోడ్‌ను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 1.64 కోట్ల వరకు వాహనాలు ఉన్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలు 73.8 శాతం ఉండగా, కార్లు 13 శాతం ఉన్నాయి.

# మెదక్ పార్లమెంట్ రేసులో నీలం మధు ముదిరాజ్?





### పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా 46 వేలకు పైగా ఓట్లు

### మెదక్‌లో ముదిరాజ్ సామాజికవర్గం కలిసొచ్చే అవకాశం

తెలంగాణలోని ఏ నియోజకవర్గానికీ లేనంతగా మెదక్ పార్లమెంటు నియోజకవర్గానిది ఘనమైన చరిత్ర. దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ఇక్కడినుంచే ప్రాతినిధ్యం వహించారు. ఆమె చనిపోయేనాటికి మెదక్ ఎంపీనే కావడం గమనార్హం. బాగారెడ్డి వంటి నాయకుడు వరుసగా నాలుగుసార్లు గెలుపొందారు. ఇక సినీ, రాజకీయ నాయకురాలు విజయశాంతి, తెలంగాణ టైగర్ గా పేరుగాంచి ఆలె నరేంద్ర, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్థాయి నాయకుడూ ఇక్కడినుంచి పోటీ చేసి నెగ్గారు. అలాంటగి మెదక్ టికెట్ కాంగ్రెస్ పార్టీలో ఈసారి ఎవరికి దక్కనుంది అనేది చర్చనీయాంశం అవుతోంది. ఈ సీటుకు ప్రముఖంగా వినిపిస్తున్న పేరు మాత్రం నీలం మధు ముదిరాజ్.

#### పటాన్ చెరులో సత్తా

అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత పటాన్ చెరు టికెట్ సాధించిన నీల మధు ముదిరాజ్ గెలుపు ఖాయం అనే వాతావరణం కల్పించారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో పటాన్ చెరు టికెట్ చివరకు కాటా శ్రీనివాస గౌడ్ కు వెళ్లింది. చివరకు బీఎస్పీ తరఫున పోటీ చేసిన నీలం మధు 46 వేలకుపైగా ఓట్లు సాధించి మూడొ స్థానంలో నిలిచారు. కేవలం 5,101 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విజయం సాధించారు. కాగా.. తాను గెలవకున్నా.. కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ విజయాన్ని అడ్డుకున్నారు నీల మధు ముదిరాజ్.

#### జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ బలోపేతానికి

గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి ఇటీవలి ఎన్నికల్లో ఒకటీ అరా తప్ప సీట్లు రాలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్య సభ ఎంపీ ఇచ్చి బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే నీలం మధు వంటి వారికి పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం నీలం మధు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. మెదక్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న ఆయన అందుకోసమే కాంగ్రెస్ లోకి వచ్చారు. మరోవైపు నీలం మధు సామాజికవర్గం ముదిరాజ్ లు మెదక్ జిల్లాలో అత్యధికంగా ఉన్నారు. ఈ సమీకరణం రీత్యా చూసినా ఆయన మెదక్ టికెట్ కు ప్రధాన పోటీదారుగా ఉంటారనడంలో సందేహం లేదు.

# ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా

### నాగర్‌కర్నూల్ ఎంపీ సీటుకు బరిలో ఉంటా: మల్లు రవి

### లోక్‌సభ టికెట్‌కు పదవి అడ్డురాకూడదనే రాజీనామా



**జడ్చర్ల టౌన్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూలు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీకి సిద్ధంగా ఉన్నానని, నాయకులు, కార్యకర్తలు ఎలాంటి సందేహాలు పెట్టుకోకుండా తన గెలుపు కోసం రెండు నెలలు శ్రమించాలని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి స్పష్టం చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం పార్టీలో ఒక వ్యక్తికి ఒకే పదవి అనే నిబంధన మేరకు తనకు లోక్‌సభ టికెట్ కేటాయింపులో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవి అడ్డుగా ఉంటుందని ఆ పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. వారం రోజుల క్రితమే సీఎం రేవంత్‌రెడ్డికి తన రాజీనామాను సమర్పించానని, - 2లో

# కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు!

- దేశంలో ఆ పార్టీ పనైపోయింది
- ఎన్నికల తర్వాత రాహుల్ విదేశాలకు వెళ్లిపోతారు
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

**బెల్లంపల్లి:** దేశంలో కాంగ్రెస్ పార్టీ పనైపోయిం దని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ విజయసంకల్ప యాత్రలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బజార్‌ఏరియా కాంటా చౌర స్తాలో శుక్ర వారం జరిగిన సభలో ఆయన మాట్లా డారు. దేశంలో నెలకొన్న సమస్యలకు కాంగ్రెస్ - మిగతా 2వ పేజీలో

# ఎమ్మెల్యే లాస్యనందిత దుర్మరణం

- తెల్లవారుజామున ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం
- అల్పాహారం చేసేందుకు వెళ్తుండగా వెంటాడిన మృత్యువు
- అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదానికి కారణం
- అధికారిక లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు పూర్తి
- ఆమె అకాల మరణం తీవ్రంగా కలచివేసింది: కేసీఆర్
- సీఎం రేవంత్ సహా పలువురు ప్రముఖుల దిగ్భ్రాంతి
- ఏడాదికే తిరిగిరాని లోకాలకు తండ్రీ, కూతురు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 23/మాదాపూర్:** కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత (37) కారు ప్రమాదంలో దుర్మరణం చెందారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు రింగ్‌రోడ్డు సుల్తాన్‌పూర్ ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. ఆమె ప్రయాణిస్తున్న మారుతి వాహనం (టీఎస్09 జీజీ టీ/ఆర్1955) సుల్తాన్‌పూర్ టోల్‌గేట్ దాటిన తర్వాత తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో ఆ వాహనాన్ని ఆమె పీఏ కం డ్రైవర్ ఆకాశ్ నడుపుతున్నారు. అతివేగంతోపాటు నిర్లక్ష్యంగా వాహనం నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. వంద కిలోమీటర్ల వేగంతో వాహనం నడపడంతో అది అదుపుతప్పి మొదట టిప్పర్‌ను, ఆ తర్వాత రహదారి పక్కన ఉన్న రెయిలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ముందు సీట్లో కూర్చున్న ఎమ్మెల్యే లాస్య నందిత తల, మెడకు తీవ్ర గాయాలయ్యాయి. కారు నడుపుతున్న ఆకాశ్ కాలికి గాయాలయ్యాయి. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర గాయాలపాలై వాహనంలో పడి ఉన్న ఎమ్మెల్యే లాస్య నందితను పోలీసులు హుటాహుటిన చికిత్స కోసం పటాన్‌చెరులోని ఒక ప్రైవేటు దవాఖానకు తరలించారు. వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు - 2వ పేజీలో



# 27 నుంచి మరో రెండు గ్యారంటీలు

- ప్రియాంకాగాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించి గ్యాస్, కరెంటు పథకాలు ప్రారంభిస్తాం
- సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో విజయం సాధించాం
- మేడారం జాతరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- దక్షిణాదిపై కేంద్రం వివక్ష మంచిది కాదు

**వరంగల్:** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మరో రెండింటికి ఈ నెల 27వ తేదీ సాయంత్రం శ్రీకారం చుట్టబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి రూ.500కే సిలిండర్‌తో పాటు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో అరాచకాన్ని, దోపిడీని ఎదుర్కొని విజయం సాధించామన్నారు. శుక్రవారం మేడారం జాతరకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. మంత్రులు సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు... "ప్రజలను పీడించి పన్నులు వసూలు చేయాలనుకున్న రాజులపై ఆదివాసీ తల్లీబిడ్డలు పోరాడి అమరులయ్యారు. కాబట్టే వందల సంవత్సరాలైనా సమ్మక్కసారలమ్మలను దేవతలుగా కొలుస్తున్నాం. గతేడాది ఫిబ్రవరి 6న మేడారం నుంచే జోడో యాత్ర ప్రారంభించి విజయం సాధించాం. ఆ పోరాటస్ఫూర్తిని సమ్మక్క సారలమ్మల నుంచే పొందాం. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించేందుకు మేం కృషి చేస్తాం. ఇప్పటికిప్పుడు అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని నేను అనను... కానీ ప్రభుత్వం తమ సమస్యలు వింటుందనే నమ్మకాన్ని మాత్రం ఈ 75 రోజుల్లో ప్రజలకు కల్పించాం. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేస్తున్నాం. ఈ నెల 27న మరో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తాం. ప్రియాంకా గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వీటికి శ్రీకారం చుడతాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 25వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన వివరించారు. "స్టాఫ్ నర్సులు, సింగరేణి ఉద్యోగులు, పోలీసు, ఆబ్కారీశాఖ, అగ్నిమాపక శాఖల్లో ఉద్యోగాలు నింపాం. మార్చి 2న మరో 6వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. 25 వేల కొలువులను నింపి ఎల్‌బీ స్టేడియంలో ప్రజల ముందే నియామక పత్రాలు అందజేశాం. గతంలో ఉద్యోగాలు ఇవ్వకున్నా ఇచ్చినట్లు ప్రచారం చేసుకున్న మామా అల్లుళ్లు, తండ్రీ కొడుకులు ఇప్పుడు మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు. 65 ఐటీఐలను నైపుణ్య కేంద్రాలుగా మార్చి గ్రామీణ ప్రాంతాల్లో యువత నైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు.

### కేసీఆర్ అవినీతిని మోదీ పట్టించుకోలేదు

"సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలు, నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోంది. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే మేడిపండులా తయారైందని స్పష్టమైంది. ఏపీ ప్రభుత్వం కృష్ణా నది జలాలను తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం కళ్లప్పగించి చూసింది. విద్యుత్తు విషయంలో కూడా జరిగిన తప్పులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు వివరించారు. గతంలో ఎప్పుడూ జరగనంత దోపిడీ ఈ పదేళ్లలో జరిగింది. అలా జరుగుతున్నప్పుడు మోదీ ప్రభుత్వం కళ్లు మూసుకుంది. ప్రతిపక్షంలో మేం - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, ఫిబ్రవరి 24, 2024

# ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

సమయం, సందర్భం రానందున బహిర్గత పరచ లేదని తెలిపారు. శుక్రవారం జడ్చర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తనకు ప్రత్యేక ప్రతినిధిగా పదవి ఇచ్చి నపుడే సీఎం రేవంత్‌తో చర్చించానని, ఎంపీ టికెట్‌కు అడ్డు రాకుండా ఉంటేనే బాధ్యతలు స్వీకరిస్తానని చెప్పానన్నారు. పదేళ్లుగా అనేక ఫైళ్లు ఢిల్లీలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పటంతో ఈ బాధ్యతలు స్వీకరించి అనేక శాఖల్లో ఫైళ్లలో కదలిక తీసుకువచ్చానన్నారు. తన రాజీనామాను ఆమోదించే వరకు ఢిల్లీలో బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు. అయితే తనకు టికెట్ రావడంలేదని ప్రచారం జరుగుతున్నందున కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలందరూ తనకు మద్దతుగా ఉన్నారని తెలిపారు. పార్టీ టికెట్ ఆశిస్తున్న మంద జగన్నాథం, సంపత్‌కుమార్‌లకు తాను వ్యతిరేకం కాదని, వారికి టికెట్ అడిగే హక్కు ఉందని అన్నారు. పార్టీ సర్వేలన్నీ తనకు అనుకూలంగా ఉన్నాయని, టికెట్ ఇవ్వకూడదని ఏ ఒక్క కారణం చెప్పినా.. సర్వేలు అనుకూలంగా లేవని తేలినా తాను స్వీకరిస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీయే కారణమన్నారు. 75ఏళ్లపాటు పాలించి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని స్వయంగా ఆ పార్టీ నాయకులే వద్దనుకుంటున్నారనీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత రాహుల్ విదేశాలకు వెళ్లిపోవడం తథ్యమని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 40 సీట్లకే పరిమితం అవుతుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్నాయని చెప్పారు.

**పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు..:** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారైందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పాలన సాగించిన కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకుని, అడ్డగోలుగా అవినీతి, అక్రమాలకు పాల్పడడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన చూసిన తర్వాత ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన చందంగా మారిందన్నారు. సభలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరవెల్లి రఘునాథ్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు అమురాజుల శ్రీదేవి, బోడిగ శోభ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శంకర్‌పై దాడి

**ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడనే పక్కా ప్లాన్‌తో వచ్చారు: సహచర జర్నలిస్టు**

**ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో ఘటన... నలుగురు నిందితుల అరెస్టు**



**నాగోలు(హైదరాబాద్):** జర్నలిస్టు శంకర్‌పై కొందరు రాళ్ల దాడికి దిగారు. ఈ ఘటన ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్ సిరిస్ రోడ్డులో చెలమల శంకర్ అలియాస్ జర్నలిస్ట్ శంకర్ న్యూస్‌లైన్ తెలుగు చానల్‌తోపాటు 'తెలంగాణం'పేపర్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నాడు. గురువారం రాత్రి తన కార్యాలయం మూసివేసి రాత్రి 10:40 గంటల సమయంలో తోటి జర్నలిస్టులు దండిగ నర్సింహ, పుల్కారం శివతో కలసి తుర్కయాంజాల్‌కు కారులో బయలుదేరారు. కొద్దిదూరం ప్రయాణించగానే ఓ వ్యక్తి అడ్డుగా వచ్చాడు. దీంతో శంకర్ తన కారును స్లో చేశాడు. యాక్టివాపై ఇద్దరు యువతులు వస్తూ వెనుక నుంచి ఆ కారు ఢీకొట్టారు. వెంటనే శంకర్ కారులో నుంచి దిగి యువతులను ప్రశ్నిస్తుండగానే, వారు అసభ్యపదజాలంతో దూషణలకు దిగారు. తప్పు చేసింది మీరే కదా అని అంటుండగానే ఆ యువతులకు తెలిసిన కొందరు యువకులు బైకులపై అక్కడకు చేరుకొని శంకర్‌ను చేతులు, రాళ్లతో కొట్టారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన దండిగ నర్సింహ, శివపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న శివను ఆ యువకులు అడ్డుకుని సెల్‌ఫోన్ పగులగొట్టారు. ఈ క్రమంలోనే శంకర్‌కు చెందిన రెండు సెల్‌ఫోన్లు తీసుకొని, మూకుమ్మడి దాడి చేయడంతో అక్కడినుంచి ప్రాణభయంతో శంకర్ ఓ ఇంట్లోకి వెళ్లాడు. రోడ్డుపై గొడవ పెద్దది కావడంతో స్థానికులు 100 సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన శంకర్‌ను చికిత్స నిమిత్తం సోమాజిగూడలోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడు దండిగ నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. కాలనీలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి జర్నలిస్ట్‌లు శంకర్, శివపై దాడి చేసిన కవాడిగూడకు చెందిన ప్రవీణ్, హయత్‌నగర్లోని ఎల్లారెడ్డి కాలనీకి చెందిన మహేష్, ఎల్‌బీనగర్ హాస్టల్‌లో ఉండే శ్రీదుర్గ, హేమలతను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. దాడికి పాల్పడిన మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులే తమను అసభ్య పదజాలంతో దూషించారంటూ నల్లగొండలోని ఎస్ఎల్ఎన్ స్వామి కాలనీ చెందిన శ్రీదుర్గ ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### దాడి వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకుల హస్తం ఉంది

జర్నలిస్టు శంకర్, శివతో పాటు తనపై జరిగిన దాడిలో కుట్రకోణం ఉందని, జర్నలిస్టు దండిగ నర్సింహ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరాచకాలు, తప్పిదాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడనే అక్కసుతో కాపు కాసి దాడి చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు కొండగల్‌లో పేదల అసైన్డ్ భూములు లాక్కుంటున్నారనే విషయంపై ఇటీవల తాము ప్రసారం చేశామని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే తమపై దాడులకు పాల్పడ్డారని, ఇందుకు కావాల్సిన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు.

### తెలంగాణలో ఫ్యాక్షన్ దాడుల సంస్కృతి: కేటీఆర్

తెలంగాణలో ఫ్యాక్షన్ దాడుల సంస్కృతి మొదలైందని, మీడియాపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపైనే దాడి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శంకర్‌పై దాడి ఘటనను 'ఎక్స్'వేదికగా ఆయన ఖండించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ప్రశ్నిస్తే దాడులా: హరీశ్‌రావు

ప్రభుత్వ వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తున్నారనే ముద్ర వేసి భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను హరించడం అంటే ప్రజల గొంతు నొక్కడమే అన్నారు.

# ఎమ్మెల్యే లాస్యనందిత దుర్మరణం





(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. దీంతో పోలీసులు లాస్య నందిత కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కుటుంబసభ్యుల తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు సదరు దవాఖానకు చేరుకున్నారు. విగతజీవిగా ఉన్న లాస్య నందితను చూసి తల్లి, సోదరి కన్నీరు మున్నీరయ్యారు. కొద్ది గంటల క్రితంవరకు తమతో కలిసి ఉన్న లాస్యనందిత అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం చూసి కుటుంబసభ్యులు తట్టుకోలేకపోయారు. ఆమె మృతదేహంపై పడి కుటుంబసభ్యులు రోదిస్తుండటం చూసి అక్కడున్నవారంతా కంట తడిపెట్టారు. రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హైదరాబాద్ నుంచి వెనువెంటనే పటాన్‌చెరులోని ఆమెద దవాఖానకు చేరుకున్నారు. ఎమ్మెల్యే లాస్య నందిత మృతదేహాన్ని చూసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదం గురించి పటాన్‌చెరు పోలీసులతో ఆరాతీశారు. ఆ తర్వాత లాస్య నందిత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు గాంధీ దవాఖానకు తరలించారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు లాస్య నందిత మృతదేహం ఉన్న అంబులెన్స్‌తోపాటు గాంధీ దవాఖానకు వెళ్లారు.

**రాత్రి దర్గాలో ప్రార్థనలు:** లాస్య నందిత మృతితో ఆమె కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదంలో కన్నుమూసేంత వరకు ఆమె తమ కుటుంబసభ్యులతోనే గడిపారు. గురువారం రాత్రి లాస్య నందిత తన తల్లి, అక్క కూతురుతో కలిసి సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూర్ సమీపంలోని మిస్కన్‌షా బాబా దర్గాను సందర్శించారు. రాత్రి 12.30 గంటల నుంచి 3 గంటల వరకు దర్గా వద్ద ప్రార్థనలు చేసి అక్కడే కొద్దిసేపు నిద్రపోయారు. అనంతరం లాస్య నందిత కుటుంబసభ్యులతో కలిసి సికింద్రాబాద్‌లోని నివాసానికి మారుతి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఇంటికి చేరుకున్న తర్వాత ఆకలి అవుతుండటంతో లాస్య నందిత అల్పాహారం చేసేందుకు పీఏ ఆకాశ్‌తో కలిసి సంగారెడ్డి వైపు బయలుదేరారు. ఎమ్మెల్యే లాస్య నందిత వాహనం ముందుసీట్లో కూర్చున్నారు. సికింద్రాబాద్ నుంచి కారులో బయలుదేరి తెల్లవారుజామున 4:58 గంటల ప్రాంతంలో శామీర్‌పేట వద్ద ఓఆర్ఆర్‌పైకి ప్రవేశించారు. ఆమె ప్రయాణిస్తున్న వాహనం సుల్తాన్‌పూర్ టోల్‌ప్లాజా దాటిన తరువాత రోడ్డు ప్రమాదానికి గురైంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారులోని విడిభాగాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రమాదం తీవ్రతకు ముందుసీటులో కూర్చున్న లాస్య నందిత తలకు, మెడకు తీవ్ర గాయాలవ్వడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు.

### ఆకాశ్‌పై కేసు నమోదు

ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి దారితీసిన కారణాలపై సంగారెడ్డి జిల్లా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. పోలీసులు, ఆర్టీఏ అధికారులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేశారు. ప్రమాద ఘటనపై జిల్లా ఏఎస్పీ సంజీవరావు సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మృతిపై ఎలాంటి అనుమానాలూ లేవని, ఓఆర్ఆంపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందారని స్పష్టం చేశారు. అతివేగం, డ్రైవర్ ఆకాశ్ నిద్రమత్తులో ఉండటంతో రోడ్డు ప్రమాదం జరిగినట్టు చెప్పారు. నందిత సోదరి నివేదిత ఫిర్యాదు మేరకు పీఏ ఆకాశ్‌పై 304 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. రోడ్డు ప్రమాద ఘటనపై ఆకాశ్‌ను విచారించామని, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

### సీటుబెల్ట్ ధరించి ఉంటే..

సాధారణంగా కారులోకి ఎక్కి డ్రైవింగ్ స్టార్ట్ కాగానే సీటుబెల్ట్ పెట్టుకోకపోతే ఐదు నిమిషాలపాటు బెల్ మోగుతుంది. సీటుబెల్ట్ పెట్టుకోగానే సౌండ్ ఆగిపోతుంది. దీంతో చాలామంది సీటుబెల్ట్‌ను డమ్మీగా పెట్టేసి, సీటుబెల్ట్ ధరించకుండానే ప్రయాణిస్తుంటారు. నందిత కూడా అలాగే చేశారు. తాను సీటుబెల్ట్ ధరించకుండా, డ్రైవర్ పక్క సీటులో డమ్మీగా పెట్టారు. డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్న ఆకాశ్ సీటుబెల్ట్ పెట్టుకోగా, పక్కనే ఉన్న లాస్య నందిత సీటుబెల్ట్ లేకుండా ప్రయాణించారు. రోడ్డు ప్రమాదం జరగగానే సీటుబెల్ట్‌లు పెట్టి ఉండటంతో ముందు సీట్లో ఉన్న రెండు, లాస్య నందిత పక్కన ఉన్న బెలూన్ ఓపెన్ అయ్యాయి. లాస్య నందిత సీటుబెల్ట్ పెట్టుకోకపోవడంతో లారీని కారు ఢీకొన్న వెంటనే ఆమె ఎగిరి ముందు భాగాన్ని గుద్దుకున్నారు. దీంతో తలకు బలమైన గాయమైంది. అయితే సాంకేతికంగా సీటుబెల్ట్ పెట్టి ఉండటంతోనే బెలూన్లు ఓపెన్ అయ్యాయి. నందిత సీటుబెల్ట్ ధరించి ఉండి ఉంటే ఆ ప్రమాదం నుంచి బయటపడేవారని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆకాశ్‌కు ఎడమ కాలు విరిగింది. తొడ, కంటి రెప్ప భాగంలో కారు అద్దాలు గుచ్చుకొని గాయపడ్డాడు.

# ఇష్టపడితే దూరం పెట్టాడని..

**ఓ టీవీ యాంకర్‌ను కిడ్నాప్ చేయించిన యువతి**



**ఉప్పల్ (హైదరాబాద్):** ఓ యువతి టీవీ యాంకర్ ను ఇష్టపడింది. అయితే అతను నో చెప్పడంతో కిడ్నాప్‌నకు పథకరచన వేసింది. అది కాస్త ఫెయిల్ కావడంతో కటకటాలపాలైంది. ఉప్పల్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలు మల్కాజిగిరి ఏసీపీ పురుషోత్తంరెడ్డి విలేకరులకు వెల్లడించారు. మాదా పూర్ అరుణోదయకాలనీకి చెందిన బోగిరెడ్డి త్రిష్ణ ఓ డిజిటల్ మార్కెటింగ్ సంస్థకు సీఈఓ. భారత్ మ్యాట్రిమోని పేరుతో ఇన్‌స్ట్రాగాంలో చైతన్యరెడ్డి త్రిష్ణకు పరిచయమయ్యాడు. అయితే చైతన్యరెడ్డి ఉప్పల్‌కు చెందిన టీవియాంకర్ ప్రణవ్‌సిస్టా ఫొటో ను తన ఇన్‌స్ట్రాగామ్ ప్రొఫైల్‌కు వాడుకున్నాడు. ప్రణవ్ ఫొటో చూసి త్రిష్ణ ఇష్టం పెంచుకుంది. వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు పంపుతూ దగ్గరైంది. దీనిని అదనుగా భావించిన చైతన్యరెడ్డి తన వ్యాపారంలో పెట్టుబడి పెట్టమని త్రిష్ణను కోరాడు. దీంతో ఆమె పెద్ద మొత్తంలో ఫోన్‌పే ద్వారా పంపింది. తిరిగి డబ్బు చెల్లించమని అడగ్గా కాలయాపన చేస్తున్నాడు. దీంతో అప్రమత్తమైన త్రిష్ణ కూపీ లాగగా, చైతన్యరెడ్డి ఫేక్ ఐడీ ద్వారా ప్రణవ్ సిస్టా ఫొటో వాడుకొని మోసం చేసినట్టు నిర్ధారణకు వచ్చింది. వెంటనే ప్రణవ్‌ను మెసేజ్‌ల ద్వారా అలర్ట్ చేసింది. దీంతో ఆయన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాడు. తర్వాత మెసేజ్‌ల ద్వారా పరిచయం పెంచుకొని ప్రణవ్‌ను మరింతగా ఇష్టపడింది. ఎలా గైనా అతడిని వశం చేసుకోవాలని ప్రయత్నించింది. ఆ ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో తన కార్యా లయంలో పనిచేసే నలుగురి ద్వారా ప్రణవ్ వివరా లు తెలుసుకుంది. ఉప్పల్‌లో పార్కు చేసిన ప్రణవ్ కారుకు వారు జీపీఎస్(యాపిల్ ఎయిర్ ట్యాగ్) బిగించారు. దీని ద్వారా ప్రణవ్ కదలికలను గుర్తిస్తూ అతన్ని బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించింది. అయినా ప్రణవ్ దారికి రాలేదు. దీంతో కిడ్నాప్‌నకు ప్లాన్ వేసింది. రూ.50,000 సుపారీ ఇచ్చింది. దీంతో కిడ్నాపర్లు రంగంలోకి దిగి ఈ నెల 11న అర్ధరాత్రి ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాల వెనుక రోడ్డులో ప్రణవ్‌ను అడ్డగించారు. తమ కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి చితకబాదుతూ త్రిష్ణ కార్యాలయానికి తీసుకొచ్చారు. వారి నుంచి ఎలాగో అలా తప్పించు కొని వచ్చిన ప్రణవ్ ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఉప్పల్ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన త్రిష్ణను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. మిగిలిన కిడ్నాపర్ల కోసం వేట ప్రారంభించినట్టు ఏసీపీ తెలిపారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో సంచలన మలుపు

**ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది.

# త్వరలో మెట్రో నూతన మార్గాలకు శంకుస్థాపన

**డ్రోన్ కెమెరాలతో ఆస్తిపన్ను మదింపు: సీఎం**

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణ అనుమతుల దస్త్రాలు కనిపించడం లేదని, అనుమతులు ఆన్‌లైన్లో సక్రమంగా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు ఇష్టానుసారం అనుమతులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీల్లో విజిలెన్స్ సోదాలు జరుగుతాయని, ఇష్టానుసారం వ్యవహరించిన అధికారులందరూ ఇంటికి వెళ్లాల్సిందేనని చెప్పారు. శుక్రవారమిక్కడ హెచ్ఎండీఏ కార్యాలయంలో వాటర్‌వర్క్స్, పురపాలక, జీహెచ్ఎంసీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆన్‌లైన్లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో గ్రూప్-1 అధికారులు కమిషనర్లుగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త కార్పొరేషన్లకు ఐఏఎస్ అధికారుల్ని కమిషనర్లుగా నియమించాలన్నారు. హైదరాబాద్‌లో విలువైన ఆస్తుల జాబితాను సిద్ధం చేసి, ప్రభుత్వానికి అందజేయాలన్నారు.

### కాలనీల్లో తిరగని జోనల్ కమిషనర్లు ఇంటికి వెళ్లిపోవచ్చు..

"హెచ్ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల సమాచారం ఎందుకు డిలీట్ అవుతోంది? హెచ్ఎండీఏ పరిధిలోని 3,500 చెరువుల సమాచారం ఆన్‌లైన్‌లో ఉండాల్సిందే. చెరువుల ఆక్రమణలకు గురికాకుండా వాటివద్ద తక్షణమే సీసీ కెమెరాలు పెట్టాలి. హైదరాబాద్‌లో పిల్లల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి. మున్సిపాలిటీల్లో వర్కర్లకు ప్రమాద బీమా కల్పించే విషయమై అధ్యయనం చేయాలి. జీహెచ్ఎంసీలో వయసుపైబడిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు అవకాశమివ్వాలి. ఆస్తిపన్ను మదింపు కోసం డ్రోన్‌కెమెరాలు ఉపయోగించాలి. జోనల్ కమిషనర్లు ఉదయాన్నే కాలనీల్లో పర్యటించాలి. ఇష్టం లేని అధికారులు ఇంటికి వెళ్లిపోవచ్చు. కావాలంటే కుర్చీలోనే కూర్చునే పోస్టులిస్తాం. హైదరాబాద్‌లో న్యూయార్క్ టైమ్ స్క్వేర్ తరహాలో వీడియో ప్రకటనల బోర్డు, మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ నగరానికి తాగునీటి కొరత లేకుండా చూడాలి. అవసరమైతే స్థానిక చెరువుల్ని స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించండి. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి.

# 27 నుంచి మరో రెండు గ్యారంటీలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పుడు ఎన్ని ఫిర్యాదులు చేసినా కేసీఆర్ అవినీతిని పట్టించుకోలేదు. ఇప్పుడు మేం న్యాయ విచారణ చేపట్టేందుకు సిద్ధమయ్యాక సీబీఐ విచారణను మా ప్రభుత్వం కోరాలని కేంద్రం అంటోంది. కేసీఆర్ దోపిడీలో వాటా కోసమే సీబీఐ విచారణ అంటున్నారు, చర్యలు తీసుకోవడానికి కాదు. అందుకే మేం త్వరలో హైకోర్టు లేదా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో చేపట్టే విచారణను భారాస నేతలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని సీఎం అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకునేందుకు భారాస, భాజపా చీకటి ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని ఆరోపించారు. త్వరలో రైతులకిచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ అమలు చేసేందుకు బ్యాంకులను సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. "గతంలో ప్రభుత్వ పోస్టింగ్‌లలో కమీషన్లు తీసుకునేవారు. ఇప్పుడు పనితీరును చూసి పోస్టింగ్‌లు ఇస్తున్నాం. గతంలో సర్కారు ఉద్యోగులకు నెలాఖరులో కూడా జీతాలు వచ్చేవి కావు. ఇప్పుడు ఒకటో తేదీనే జీతాలు ఖాతాల్లో జమచేస్తున్నాం. ఇంకా పాలన గాడిన పడాల్సి ఉంది. అందుకే సెలవులు లేకుండా అహర్నిశలు పనిచేస్తున్నారు. గతంలో సచివాలయంలోకి విపక్షాలకు, మీడియాను లోనికి రానిచ్చేవారు కాదు. ఇప్పుడు తెలంగాణకు కాంగ్రెస్ స్వేచ్ఛనిచ్చింది" అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

### కిషన్‌రెడ్డి ఆదివాసీలను అవమానపరిచారు

మేడారం ప్రాంతాన్ని ఆదివాసీల ఆచారాలకు అనుగుణంగా వారి అనుమతితో అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. ఈసారి రాష్ట్రప్రభుత్వం రూ.110 కోట్లను విడుదల చేసిందని..పర్యవేక్షణ కోసం సీతక్క నేతృత్వంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో బృందాన్ని ఏర్పాటుచేశామని వివరించారు. "ఆరు వేల బస్సులను వేశాం. దక్షిణ భారత కుంభమేళాగా పేరుగాంచిన ఈ జాతరకు జాతీయ హోదా ఇవ్వాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. కానీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కుదరదని మాట్లాడారు. ఉత్తరభారత దేశంలో జరిగే కుంభమేళాకు రూ.వందల కోట్లు ఇచ్చే కేంద్రం సమ్మక్క జాతరకు కేవలం రూ.3 కోట్లు ఇచ్చి సరిపెట్టింది. ప్రధాన మంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షాలను జాతరకు మేం అధికారికంగా ఆహ్వానిస్తున్నాం. మీరు అయోధ్యను సందర్శించాలని పిలుపునిస్తే మేమంతా వెళ్లి రాముడిని దర్శించుకుంటున్నాం. కేంద్రం దక్షిణాదిపై వివక్ష చూపడం మంచిది కాదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జాతీయ హోదా ఇవ్వబోమని ఆదివాసీ బిడ్డలను అవమానిస్తూ మాట్లాడడం సరికాదు" అన్నారు. రాష్ట్ర పండగగా గుర్తించాలని అప్పట్లో సీతక్క అప్పటి సీఎం చంద్రబాబును కోరితే ఆయన జాతరను రాష్ట్ర పండగగా గుర్తించిన విషయాన్ని గుర్తుచేశారు. సమ్మక్క సారలమ్మలను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, భాజపా నేత ఈటల రాజేందర్ తదితరులు మొక్కులు చెల్లించుకున్నారు.





# ప్రభుత్వ లాంఛనాలతో ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు

### స్మశాన వాటికి భారీగా తరలివచ్చిన అభిమానులు

### లాస్యనందిత కు ఘన నివాళి అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 23వాయిస్ టుడే ప్రతినిధి : రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు శుక్రవారం రాత్రి 30 నిమిషాలకి మారేడ్పల్లి హిందూ స్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు కారా?నా గృహలక్ష్మి కాలనీ నుంచి కారా?నా, సికింద్రాబాద్ క్లబ్, పి కెట్, ఏఓసి, ఈస్ట్ మారేడు పల్లి మీదుగా అంతిమయాత్ర మారేడు పల్లి హిందూ స్మశాన వాటిక కు 6 గంటల 30 నిమిషాలకు పోలీసులు బ్యాండ్ కొట్టి గాలిలో మూడుసార్లు తుపాకీలు పేల్చారు అనంతరం వారి కుటుంబ సభ్యులు వారి పద్ధతి ప్రకారం అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు కాగా అంతిమ సంస్కారం తిలకించేందుకు వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు వచ్చారు అలాగే మాజీ మంత్రి హరీష్ రావు కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు స్మశాన వాటికలోనుండి పరిశీలించారు సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ రాష్ట్ర మంత్రులు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అంతిమయాత్ర వారి గృహం నుండ బయలుదేరిం జరిగింది ఇదిలా ఉంటే మధ్యాహ్నం రెండు గంటల సమయం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కడియం శ్రీహరి తోపాటు ప్రముఖులు ఎమ్మెల్యే భౌతిక కాయానికి పుష్పగు చాలు సమర్పించి నివాళు లర్పించారు సాయంత్రం స్మశాన వాటికకు ప్రజాశాంతి వ్యవస్థాపక అధ్యక్షుడు కె ఏ పాల్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.. డ్రైవర్ పై కేసు పెట్టిన ఎమ్మెల్యే సోదరి నివేదిత కాగా ఇదేలా ఉంటే తన సోదరి నివేద మరణంపై అనుమానాలు ఉన్నాయని కారు డ్రైవర్ కం పిఏ పై పటాన్చెరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అది ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు అనుమానాలు ఉన్నట్టు పోలీస్ ఫిర్యాదులో పేర్కొన్నారు.




**సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్చే వాయిస్ టుడే క్యాలెండర్ ఆవిష్కరణ**

## రంగాధముని చెరువు నాలాను పరిశీలించిన బండి రమేష్



కూకట్ పల్లి : ఫిబ్రవరి 23(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంత మవుతున్నాయని, గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా కు గురయ్యాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజినగర్ డివిజన్ రంగాధముని చెరువు నాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాధముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జి హెచ్ ఎం సి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క ప్రవాహాన్ని మల్లించి కొంతమంది బడా వ్యక్తులు, ఏమమీ స్వాన్ లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని, వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి వరదనీరుచేరి ప్రజలు అష్టకష్టాలు పడుతారని, ఆ సమయంలో ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తారని, కాబట్టి నాలాలను, చెరువుల కబ్జాలను ఉపేక్షించేదిలేదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుట్, కే దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, రఘు, సునీల్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చూను పాష, నయీమ్, అల్లావుద్దీన్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

### ౹ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



వివేకానంద నగర్ : ఫిబ్రవరి 23(వాయిస్ టుడే) వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, సప్త గిరి కాలనీ, భాష్యం స్కూల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, నవోదయ కాలనీ లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారాని కై తీసుకోవాల్సిన చర్యల పై ఎమ్మెల్యే గాంధీ కార్యలయంలో కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, కాలనీ వాసులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని, వాహనాల రద్దీ వలన ఉదయం, సాయంత్ర సమయంలో రహదారులు నిత్యం రద్దీగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని ,పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారు. గంటల కొద్దీ రోడ్డు పైన ఉండలసి వస్తుందని, ట్రాఫిక్ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టాలని, ప్రజలకు సాంత్వన చేకూరేల అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రజలకు ట్రాఫిక్ పైన అవగాహన కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ ,నవోదయ కాలనీ లలో నెలోకన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియచేసారు. అవసరం ఉన్న చోట విభాగిణి లు ఏర్పాటు చేయాలని, రోడ్డు మల్లింపు చర్యలను తీసుకోవాలని, రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని, ప్రజలకు సుఖవంతమైన, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని, కాలనీ వాసులు కూడా సహకరించాలని ఆయన తెలియచేసారు. అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపెట్టవచ్చునని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, పలు కాలనీ వాసులు శర్మ, మల్లయ్య ,హర్ష ,రాజీ రెడ్డి, ప్రవీణ్, శివ శంకర్, మదన్ ,సత్యనారాయణ, అల్లురయ్య, స్వరూపనంద్, శ్యామ్ కుమార్, హేమ చందర్, వినోభా,ప్రభాకర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మయమైన ఓయూ వీసీ రవీందర్ యాదవ్‌పై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలి

### ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): యూనివర్సిటీ ల అభివృద్ధి కి, విద్యార్థుల సంక్షేమాని కై ప్రభుత్వం వీసి లను నియమిస్తే యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వారి లో ఎవరైనా ఉన్నారంటే మొదటి స్థానంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విసీ రవీందర్ యాదవ్ ఉంటారని, ఆయన చేసేటివన్నీ అవినీతి మయ పనులేనని ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే రవీందర్ యాదవ్ పై విచారణ చేపట్టాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు ఆరోపణ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తి అయ్యింద నీ పైలాన్ నిర్మిస్తూ పైలాన్ పేరిట ఉస్మానియా యూనివర్సిటీ విసీ రవీందర్ యాదవ్ లక్షణ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నాడని అన్నారు. ముందుగా పైలాన్ గూర్చి అంచనా వేసిన ఖర్చు అక్షరాల 77 లక్షలు అని ప్రస్తుతం అదే పైలాన్ కు అయ్యే ఖర్చు కోటి 58 లక్షలు అని లెక్కలు చెబుతున్నారని, లక్షల రూపాయల డబ్బుని పక్కదారి పటిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విసి రవీందర్ యాదవ్ విద్యార్థులకి సమాధానం చెప్పాలన్నారు. వంద సంవత్సరాల పేరు గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థినీ, విద్యార్థులు ఉండడానికి సరిపడా హాస్టల్ వసతులు లేవనీ, చాలి చాలని గదులు, మెరుగైన వసతులు లేవనీ మెస్సులు సరిగ్గా లేవనీ, విద్యార్థులకు అవసరానికి సరిపడ బాత్రూంలు లేవని,



రెండు సంవత్సరాల క్రితం రెనోవేషన్ పేరున బీ హాస్టల్ మూసివేసి ప్రస్తుత రోజుకి కూడా ఆ హాస్టల్ మెరుగుపర్చడానికి కృషి చేసిన దాఖలాలు లేవు అని చెప్పారు. గతంలో ఎందరో ప్రముఖులు, భారత మాజీ ప్రధానమంత్రి పీవి నర్సింహారావు చదువుకుంటూ నివాసం ఉండి ఎన్నో ఉద్యమాలకు పురుడు పోసిన బీ హాస్టల్ ఈ రోజు పట్టించుకొనే నాధుడు లేక వెలవెల బోతుందన్నారు యూనివర్సిటీ హాస్టళ్ల అభివృద్ధికి వచ్చే నిధులను తప్పు దారి పట్టిస్తూ అభివృధి పేరిట ముడుపులు కాజేస్తున్న ఓయూ వీసీ రవీందర్ యాదవ్ వెంటనే విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు. పరిపాలన చేత కాకపోతే రాజీనామా చేయాలనీ ఆరోపించారు.

ఇటీవల కాలంలో అడ్మిట్ ఫ్లైఓవర్ పక్కన నుండి ఎన్సిసి గేట్ వరకు అప్రోచ్ రోడ్ మాయమాటలతో సాంక్షన్ అయిందని చెప్పి అప్రోచ్ రోడ్డు వేస్తున్నారని రోడ్డు వెనకాల లక్షల కోట్ల రూపాయల యూనివర్సిటీ భూమిని కాజేసే పనిలో ఉన్నారని ఆరోపణలు చేశారు.విసీ రవీందర్ యాదవ్ పదవి చేపట్టినప్పుడు ఉన్న సమస్యలు ఇంతవరకు తీర్చలేదని కాంటాక్ట్ అధ్యాపకుల, నాన్ టీచింగ్ స్టాఫ్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా వారి సంగతి పక్కన పెట్టారని అలాగే వెనుకబడిన బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పై ఫీజుల భారం అధికంగా పెంచారాని మెస్ చార్జిల భారం విద్యార్థులపై అధికంగా వేశారని, విద్యార్థులు నాయకులు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఇలాంటి పరిపాలన చేతకాని వీసీ మా కొద్దని వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.



## మహిళలకు అండగా నేనుంటా: బాబా ఫసివుద్దీన్

డబుల్ బెడ్ రూమ్ మరియు షాదీ ముబారక్ ప్రభుత్వ పథకాలలో డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు ఉంటాయి బాబా ఫసివుద్దీన్ మహిళలకు అండగా నేనుంటా...బోరబండ డివిజన్ పలు కాలీనీల లోని మహిళలు ఈ రోజు మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ కలిసి బోరబండ డివిజన్ మహిళలు తూరేభాజ్ ఖాన్ ఫంక్షన్ హల్ నుండి బోరబండ బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలనలో మహిళలకు బ్రహ్మ రథం పడుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీ లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,500 లకు గ్యాస్ పంపిణీ,200యూనిట్ల ఉచిత విద్యుత్ మూడు పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు...ఈ కార్యక్రమంలో హబిబా సుల్తాన ,కృష్ణ వేణి ,కవిత ,మహేశ్వరి ,కమలేశ్వరి మరియు ఇతర మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## లాస్య మరణం కంటోన్మెంట్‌కు తీరనీ లోటు

### సంతాపం వ్యక్తం చేసిన తీగుల్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ఎం ఎల్ ఏ లాస్య నందిత శుక్రవారం రోడ్డు ప్రమాదం లో మరణించడం పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీవ్ర బాధాకరమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే నందితను కోల్పోవడం విచారకరమని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఎం ఎల్ ఏ దివంగత సాయన్న కుమార్తె గా లాస్య నందిత ప్రజల్లో ముద్ర వేసుకున్నారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. కార్పొరేటర్ గా కూడా వ్యవహరించి, సమస్యలతో వచ్చే ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు లాస్య నందిత చొరవ చూపారని తెలిపారు. దివంగత సాయన్న కుటుంబానికే కాకుండా కంటోన్మెంట్ నియోజకవర్గానికి, తెలంగాణా రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు తన సంతాపం, సానుభూతిని తెలిపారు.



## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ శాసన సభ్యురాలు కుమారి లాస్య నందిత అకాలమరణం చాలా బాధాకరం అని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేసారు, కర?న లో లాస్య నందిత పార్థివ దేహానీకి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలుపుతు, ఆమే ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

## గత వర్షాకాలంలో తలెత్తినటువంటి సమస్య పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 23(వాయిస్ టుడే) మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎ.ఏస్. రాజు నగర్, మహెూధయ ఎనక్లేవ్ కాలనీలలో గతలో కురిసిన వర్షాల కారణంగా తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను స్థానికులతో కలసి శుక్రవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ.ఏస్.రాజు నగర్ , మహెూధాయ ఎనక్లేవ్ కాలనీలలో గత వర్షాకాలంలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం పనులు చేపట్టే పరిసర ప్రాంతాలను కాలనీ వాసులతో కలసి పరిశీలించడం జరిగినదని, నూతనంగా నిర్మాణం చేపట్టబోయే పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గడిచిన వర్షాకాలంలో ముంపుకు గురైన కాలనీలను దృష్టిలో వుంచకొని, భవిషత్తులో వరద నీటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతామని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు చొక్కా రావు, రాజు, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన గురుకుల పాఠశాల విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**గురుకుల విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి..**

**రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్ కి వినతిపత్రం అందజేత..**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు**



సూర్యాపేట: ఫిబ్రవరి 23(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా ఇమాంపేట గురుకుల పాఠశాలలో చదువుతూ మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థులు మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి కులాల అభివృద్ధి శాఖా ప్రిన్సిపల్ సెక్రటరి ఎన్.శ్రీధర్ కు కెవిపిఎస్ అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల

పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఆ విద్యార్థుల కుటుంబాలను ఆదుకొవల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. పేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వైష్ణవి,అస్మిథ ల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు లేదా ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నరు.సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల జీవితాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు.విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని,విధ్యర్థులను మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలపీరు,వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుపాటి వెంకన్న, భాగ్యమ్మ హస్మిథ తల్లి ఇరుగు జ్యోతీ టి ఎస్ ఎంర్పిపిఎస్ జిల్లా నాయకులు పాలడుగు పరుశరాములు,నాయకులు సొమపంగు నర్సయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ని దృష్టిలో ఉంచుకుని మంచి నీటి ఎద్దడిని నివారణకు చర్యలు వెంటనే చేపట్టాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



సూర్యాపేట/మోతే: ఫిబ్రవరి23( వాయిస్ టుడే ప్రతినిధి) రానున్న వేసవి ని దృష్టిలో ఉంచుకుని మంచి నీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శుక్రవారంఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు.ఈ సవంత్సరం లో తీవ్రమైన ఎండలు ఉండబోతున్నాయి అని సంబంధిత అధికారులే ముందస్తు హెచ్చికలు చేస్తున్నారని, కాని నీటి ఎద్దడి కి తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఇప్పటివరకు ప్రభుత్వం నుండీ ఏలాంటి ప్రకటనలు రాకపోవడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కరువు, కాటకాలు మరియు నీటి ఎద్దడికి ప్రత్యేక నిధులు కేటాయింపులు చేయక పోతే ఎలా అని ప్రశ్నించారు.సూర్యాపేట జిల్లాలో మోతే మండలం లో ఇప్పటి కే కొన్ని దళిత,గిరిజన ప్రాంతాల్లో మంచి నీళ్ళ కొరకు వ్యవసాయ బోరు బావులు దగ్గర నీళ్ళ కోసం బారులు తీస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కొరకు వేల కోట్ల రూపాయలు కేటాయించారని దానిపై వందలాది మంది కార్మికులు పని చేస్తున్నపటికి అన్నిగ్రామాలకు త్రాగునీరు అందడంలేదన్నారు. మోతే మండలలో వచ్చే మిషన్ భగీరథ నీటి సరఫరా కు పాలేరు నీటి నిల్వలు పడి పోవడం వల్ల మండలం లో మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఇబ్బందులు జరిగే ప్రమాదం ఉందన్నారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## క్యాంపస్ అంబాసిడర్స్‌కి ఎన్నికల శిక్షణా కార్యక్రమం




సూర్యాపేట, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే ప్రతినిధి) ఎన్నికలలో ఓటరుని చైతన్యవంతం చేయటం కాలేజీలలో చదువుతున్న విద్యార్థులని నూతన ఓటర్లు గా నమోదు చేయటం లాంటి కార్యక్రమాల పైన, ఓటింగ్ మిషన్ల మీద ఓటింగ్ చేసే విధానం మీద అవగాహన కల్పించడానికి ఈరోజు కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ కాలేజీల నుండి వచ్చిన క్యాంపస్ అంబాసిడర్స్ గా నియమించ బడినటువంటి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని స్వీప్ నోడల్ అధికారి కె అశోక్ తెలిపారు. దీనిలో విద్యార్థులకు, నైతిక ఓటింగ్ ఎలా ప్రోత్సహించాలి కొత్త ఓటర్లు నమోదు చేసుకునే విధానం పాల్పడకుండా ఉండటం కోసం అంబాసిడర్ గా చేయాల్సినటువంటి పనుల గురించి మాస్టర్ ట్రైనర్ రమేష్ , పబ్బతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లతో వివరించడం జరిగింది. దీనిలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి అలాగే ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాస రాజు , డిఐఓఎస్ కృష్ణయ్య, ప్రతాప్ , సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపి నీటి సమస్యతీర్చాలి

**- సామాజిక కార్యకర్త గంధం సైదులు**



మునగాల ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ) సాగర్ నీటితో చెరువుల నుండి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే బోర్లు బావులలో భూగర్భ జలాలు ఇంకిపోయి ఎండిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి సాగర్ నీటిని విడుదల చేసి చెరువులు నింపాలన్నారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా రాకపోవడంతో గ్రామాల్లో ఇప్పటికే నీళ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు చొరవ తీసుకొని తక్షణమే నీటిని విడుదల చేయించాలని కోరుతున్నాను.

## పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



మునగాల ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) మునగాల మండలం ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరావృద్ధ అనాధ ఆశ్రమంలో మండల పరిధిలోని కృష్ణా నగర్ గ్రామానికి చెందిన వీరంశెట్టి సైదులు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధ వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదేశ్వర రావు మాట్లాడుతూ ఇలా పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోకుండా ప్రతి ఒక్కరు వారి వారికి అందుబాటులో ఉన్న ఇలాంటి ఆశ్రమాలలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సైదులు ను ఆదర్శంగా తీసుకొని. వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమాలలో వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులు వరుణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇలా ఆశ్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులకు దాతృత్వం గల దాతలు ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు సహకారాలు అందించి ఇంకా ఇలా నిరాదరణకు గురైన వారిని ఆదుకునేందుకు సహకరించాలని సైదేశ్వర్ రావు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, రామయ్య, సైదమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కేఎం అధ్వర్యంలో హైదరాబాద్‌లో కేంద్రం, హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం




హైదరాబాద్, ఫిబ్రవరి23 వాయిస్ టుడే ప్రతినిధి(సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి వీరాంజనేయులు). యువ రైతు శుభకరన్ సింగ్ ను పంజాబ్ బార్డర్ లో కేంద్రం, హర్యానా రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు క్రూరంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (యస్ కె యం), కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య పార్క్ వద్ద ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి, హర్యానా ముఖ్యమంత్రి పై హత్యానేరం మోపాలని, రైతాంగ ఉద్యమం పై నిర్బంధాన్ని ఆపాలని,కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని నినాదాలు చేశారు.

అనంతరం ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, కన్వీనర్ లు ఉపేందర్ రెడ్డి,మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, ఝాన్సీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. అమరవీరుడు యువ రైతు శుభకరన్ సింగ్‌కు జోహార్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో రైతు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల పోరాటాన్ని అణిచివేసేందుకు వ్యతిరేకంగా దేశం అంతటా రైతులను చైతన్యవంతం చేయాలని కోరారు. రైతుల నిరసన స్థలంలో రైతుల ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేశారన్నారు. రైతులపై అణచివేత ప్రయోగించడం, రైతు ఉద్యమాన్ని ఏకాకిని చేసి విభజించేందుకు కుట్ర పన్నారని, ఈ విభజనతో ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా, హర్యానా ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి, మనోహర్ లాల్ ఖట్టర్, అనిల్ విజ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులను చంపి, గాయపరిచినందుకు, నిరసన స్థలంలో అనేక ట్రాక్టర్లను ధ్వంసం చేసినందుకు పంజాబ్ ప్రభుత్వానికి, హర్యానా పోలీసులకు వ్యతిరేకంగా సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. కాల్పులు, ట్రాక్టర్లకు జరిగిన నష్టంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, పాడైన 100 ట్రాక్టర్ల మరమ్మతు ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఫిబ్రవరి 26న జాతీయ రహదారుల పై ట్రాక్టర్ లు, వాహనాల ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో జరిగే ఆందోళనలో పార్టీల కతీతంగా రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్, బొంతు రాంబాబు, ఈసంపెల్లి బాబు, చుక్కయ్య, బ్రహ్మం, జగన్ (వ్యవసాయ కార్మిక సంఘం),పద్మ,అరుణ(ఐ ఎఫ్ టి యు),అనగంటి వెంకటేశ్,కోట రమేష్ (డివైఎఫ్ ఐ), మహేష్ (పిడియస్ యు) తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ టీ సి బస్సులకు తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు

హనుమకొండ 23 ఫిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) మేడారం జాతర కు శుక్రవారం సమ్మక్క సారాలమ్మ అమ్మవార్లు కొలువు తీరడం తో ఈ అమ్మ వార్ల దర్శనానికి భారీగా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కానీ శుక్రవారం బయలుదేరిన భక్తులు మాత్రం చాలా ఇబ్బంది గురి అయ్యారు. ఆర్ టీ సి బస్సు ప్రయాణం చాలా సేఫ్ అని త్వరగా మీరు మేడారం చేరుకోవచ్చు అని చెప్పిన ముఖ్య అధికారులు మరియు ఉమ్మడి జిల్లా మంత్రులు దాన్ని అమలు చేయడం లో మాత్రం చెప్పిన విదంగా చేయలేక పోయారని చెప్పవచ్చు. తోటి నాయకుల ను ముఖ్య నాయకుల ను పట్టించు కోవడం మే సరిపోయింది. ప్రజల కష్టాల ను మాత్రం పట్టించుకోను నాధుడు మాత్రం లేడు ఎంత లేడీస్ కు ఫ్రీగా పెట్టినంత మాత్రాన పట్టించుకోపోవడం పద్ధతి కాదు.ఎంత ఇబ్బంది అంటే మధ్యాహ్నం 12 గంటలకు కు వరంగల్ నుండీ బయలు దేరిన బస్సు సాయంత్రం 6 గంటల వరకు కూడా మేడారం చేరుకో పోవడం గమనార్హం. అధికారుల పనితీరు ఎలా ఉందొ అర్థం చేసుకోవచ్చు.

## మేడారం క్యూలైన్లలో తొక్కిసలాట

మేడారం (వాయిస్ టుడే) మేడారం మహా జాతరలో సమ్మక్క భక్తులు-హిజ్రాలకు మధ్య ఘర్షణ పరస్పరం దాడి చేసుకున్నారు వీరిలో పదిమందికి తీవ్రగాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం బాధితుల్లో ఇద్దరు చిన్నారులు హుటాహుటిన అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలింపు హెలిప్యాడ్ రూట్ క్యూలైన్ లో ఘటన జరిగింది.



## వన దేవతలను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

మేడారం (వాయిస్ టుడే)సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో మేడారం చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి జాతర నిర్వాహకులు, మంత్రి సీతక్క ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మన దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను వేడుకున్నానని పేర్కొన్నారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన కార్యక్రమాలు అన్ని ములుగు నుంచే ప్రారంభించానని గుర్తు చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రను కూడా ఇక్కడి నుంచి ప్రారంభించామని తెలిపారు. మేడారం జాతర ఏర్పాట్లకు ప్రభుత్వం నుంచి రూ.110 కోట్లు మంజూరు చేసామని తెలిపారు. పాలకులు ప్రజలను పీడించినప్పుడే ఎవ్వరో ఒకరు వారికి ఎదురొడ్డి నిలబడతారని పేర్కొన్నారు. సమ్మక్క, సారలక్క జాతరను జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్టు విన్నాను. అలా అయితే కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తుంది కదా అని ప్రశ్నించారు. కేంద్రం మేడారం జాతర పై వివక్ష చూపడం సరికాదన్నారు.

## మినీ మేడారం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న భక్తజనం



వరంగల్ అగ్రంపాడు (వాయిస్ టుడే) వరంగల్ అగ్రంపాడు మరియు రాఘవాపురం మినీ మేడారం అని పిలవబడే సమ్మక్క సారక్క జాతరకు భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు బుధవారం సార్లమ్మ గురువారం సమ్మక్క ఇద్దరు గద్దెలకు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఈరోజు ఇద్దరు తల్లులు ఒక్కటే రోజు దర్శనం ఇస్తున్న సందర్భంగా భక్తులు చాలామంది భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పులకరించిపోయారు తమ కోరిన కోరికలను తీర్చమని అమ్మవారిని అంతఃకరణ శుద్ధితో వేడుకున్నారు ఈ సందర్భంగా అగ్రంపాడులో అధికారులు భక్తుల సౌకర్యార్థం అరకొర ఏర్పాట్లు చేశారని భక్తులు తెలిపారు.

## వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంచార్జ్ యశస్విని ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు



తొర్రూర్ ఫిబ్రవరి 23, వాయిస్ టుడే : మేడారం మహా జాతర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిండ్ల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మేడారం వెళ్లారు. మార్గమధ్యంలో తొలుత గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మేడారం వెళ్లి వనదేవతలు అడవి తల్లి బిడ్డలు. వీర వనితలు సమ్మక్క సారాలమ్మలు గద్దెకు చేరుకున్న సందర్భంగా వారు సమ్మక్క సారాలమ్మ లకు పూజలు చేసి మొక్కుకున్నారు. అంతేకాకుండా గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, సీఎం రేవంత్ రెడ్డి లు అధికార హోదాలో తొలిసారిగా మేడారం పర్యటించి తల్లుల దర్శనం చేసుకోవడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని. పాడిపంటలతో, పసిడి కాంతులతో సుభిక్షంగా ఉండాలని సమ్మక్క సారలమ్మలను వేడుకున్నట్లు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 24 ఫిబ్రవరి, 2024



శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలోని అనంతగిరి, చిలుకూరు, కోదాడ, మునగాల, నడిగూడెం మండలాల పరిధిలోని 237 మందికి కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. - వాయిస్ టుడే ప్రతినిధి కోదాడ

## సాగర్ ఆయకట్టు రైతులకు నీరు విడుదల చేయాలి

### జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి



హుజుర్ నగర్, ఫిబ్రవరి 23( వాయిస్ టుడే ప్రతినిధి ) ఎండిపోతున్న సాగర్ ఆయకట్టు పంటపొలాలకు సకాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని.

సూర్యాపేట జిల్లా,హుజూర్ నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని బి.అర్.యస్ పార్టీ కార్యాలయంలో కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నాగార్జునసాగర్ మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ పరిధిలోని రైతుల పంటపొలాలు పొట్ట దశలో ఉన్నాయని, ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక కొన్ని వరి పొలాలు ఎండిపోతున్నాయని సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయకపోతే మిగిలిన పొలాలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికే రైతులు ఒక్కో ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్నారని కనీసం ఒక పది రోజులు పాటు అయినా సాగర్ నీళ్లు ఇవ్వకపోతే పంట పొలాలు మొత్తం ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో కొన్నిచోట్ల కరెంట్ సరఫరాలో జాప్యం జరగడం వలన పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంది. ఈ సమయంలో ప్రభుత్వం ఒక్క తడి సాగునీరు అందిస్తే పంట చేతికి వస్తున్నదని అంతేగాక గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల వలన త్రాగునీరు ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే చెరువులు నింపడం ద్వారా తాగునీరు సమస్యను పరిష్కరించుటకు జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.ఈ సమావేశంలో బి.అర్.యస్ నాయకులు పాల్గొన్నారు.

## రేపు నల్గొండ జిల్లాలో మంత్రుల పర్యటన

వాయిస్ టుడే ప్రతినిధి : రేపు మిర్యాలగూడ లో ని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం సందర్శించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు నీటిపారులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు %=ఒదీ% మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఉదయం 9:00 గంటలకు దామరచర్ల యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం సందర్శించి అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుంది.

## శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామిని దర్శించిన కలెక్టర్

### అధికారులకు సూచనలు జాతరకు ఎటువంటి లోపాలు జరగకుండా విజయవంతం చేయండి. కలెక్టర్

(వాయిస్ టుడే చింతలపాలెం మేళ్లచెరువు మండల్) ఫిబ్రవరి-23-2024. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువుమండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్ల గురించి దేవాదాయ దేవాలయ ప్రాంగణమును కలెక్టర్ వెంకట్రావు సూర్యాపేట జిల్లా మరియు ఎస్పీ బి కే రాహుల్ హెగ్డే హాజరైనారు. వీరికి దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే మహేంద్ర కుమార్ మరియు ఆలయ ఈవో జి కొండారెడ్డి అర్చకులు వారికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. తరువాత కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు పరిశ్రమల యాజమాన్యం వారితో జాతరకు చేయవలసిన పనుల గురించి శాఖల వారీగా సమీక్ష జరిపి ఏ విధమైన లోపాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసి జాతరను విజయవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్ రెడ్డి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి ఎంపీపీ కొట్టి పద్మ సైదేశ్వర్ రావు జడ్పీటీసీ శాఖ రెడ్డి పద్మ గోవిందరెడ్డి. తాసిల్దార్ జ్యోతి ఎస్సై పరమేష్ పంచాయతీరాజ్ డిఇ యస్ వెంకటేశ్వర్లు ఎలక్ట్రిసిటీ డి ఈ యస్ వి కృష్ణయ్య ఏ.ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీటీవో ఖజా హజరత్ అలీ వివిధ శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు శాగం రెడ్డి గోవిందరెడ్డి కాకునూరి భాస్కర్ రెడ్డి ఇరుగెల పోల్రెడ్డి ఇరిగెల రామకృష్ణారెడ్డి త్యాగం రెడ్డి శంభి రెడ్డి గజ్జల శంకర్ రెడ్డి కాకునూరు వెంకటరెడ్డి త్రిపురపు నరసింహారెడ్డి సోమిరెడ్డి వెంకటరెడ్డి మూడే వెంకటరామిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే సోదరి లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

### :- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సోదరి లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధకారమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. గత ఏడాది స్వర్గస్తులైన సాయన్న జ్ఞాపకాలు చెదిరిపోక ముందే సోదరి లాస్య నందిత హఠాత్మరణం చెందడం ఎంతగానో కలచివేసిందని, వారి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే లతో కలిసి సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రణాళిక బద్ధంగా కోదాడ పట్టణాభివృద్ధి

### వేసవికాలంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి.

### ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

### కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### 40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కోదాడ, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి). కోదాడ మున్సిపాలిటీని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలో సుమారు 40 కోట్ల రూపాయలతో పలు వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పట్టణంలోని విజయవాడ హైవేను అనుకొని దుర్గాపురం, కోమర బండ వై జంక్షన్ ల వద్ద కోటి రూపాయలతో చేపట్టిన స్వాగత ఆర్చి నిర్మాణానికి , శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో 2 కోట్ల 86 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్ కూడలి అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో చేపట్టిన పనులకు, 8 కోట్ల తో చేపట్టిన చెరువు కట్ట సుందరీకరణ పనులకు శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు 25 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి , 18 వ వార్డులో 8 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, 6 వార్డులో 4 లక్షల రూపాయలతో నిర్మించిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీసీ రోడ్డు , శ్రీమన్నారాయణ కాలనీలో 6 లక్షలతో నిర్మించిన పార్కు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని నిధులైన తీసుకువచ్చి మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా చేస్తానన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పాలక వర్గాన్ని ఆదేశించారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే అధికారు ల ది ,గుత్తేదారూల దే బాధ్యత అని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆర్డీవో సూర్యనారాయణ, డీఎంహెచ్వో, కోటాచలం,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలికేట్ మెంబర్ సాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పార సీతయ్య,కౌన్సిలర్లు కర్రీ సుబ్బారావు,గంధం యాదగిరి, షాబుద్దీన్, కట్టెబోయిన జ్యోతి, శ్రీనివాస్ యాదవ్,సుశీల, రాజు, కోటిరెడ్డి, రమానిరంజన్ రెడ్డి, కందుల. చంద్రశేఖర్, బుర్ర పుల్లారెడ్డి ,డాక్టర్ సుబ్బారావు, కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ నిరుద్యోగులకు తీపికబురు చెప్పారు..జెన్ ప్యాక్ట్ కంపెనీ ఆద్వర్యంలో నిరుద్యోగుల కోసం ఉద్యోగ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జెన్ ప్యాక్ట్‌లో ప్రాసెస్ అసోసియేట్ గా ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యోగ మేళా ఈ నెల 25న దుబ్బ గుర్బాబాది రోడ్ లోని అక్షర్ ధామ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు ..గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన వారు ఉద్యోగ మేళాలో పాల్గొనడానికి అర్హులని ఎమ్మెల్యే దన్ పాల్ వివరించారు..ఇంటర్వ్యూ లో ఉద్యోగం సాదించిన వారికి సంవత్సరానికి 2.3 నుంచి 2.4 లక్షల వరకు జీతం చెల్లిస్తారన్నారు. ఉద్యోగానికిఎంపికైన వారు హైదరాబాదు లోని హాఫీజ్ పేట్ లో పనిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.అర్హులైన నిరుద్యోగులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ సూచించారు.




## నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

### కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మూల శ్రీనివాస్ గౌడ్



ధర్మపురి : ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం లోని మద్దూనూర్ గ్రామంలో గల స్థానిక గౌడ సంఘము వారి ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నూతన గౌడ సంఘం కమిటీని ఘనంగా ఎన్నుకోగా శుక్రవారం రోజు సాయంత్రం వేళలో వారికీ బుగ్గారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్ నూతన కమిటీ సభ్యులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపి వారికీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, నూతనంగా ఎన్నిక అయినా నూతన గౌడ సంఘము కమిటీ సభ్యులుగా మద్దూనూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడుగా పాకాల శ్రీనివాస్ గౌడ్ తండ్రి శంకరయ్య గౌడ్, ఉపాధ్యక్షుడుగా ముంజాల సత్తయ్య గౌడ్ తండ్రి రాజయ్య గౌడ్, కార్య వర్గ సభ్యులుగా ఉయ్యాల తిరుపతి గౌడ్, ముంజాల శంకర్ గౌడ్, గాజుల సురేష్ గౌడ్, పాకాల శ్రీనివాస్ గౌడ్, నేరెల్ల సుదర్శన్ గౌడ్, పోడేటి తిరుపతి గౌడ్, అనపురపు రాజేషం గౌడ్ లతో పాటు, గౌడ సంఘము ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు, గౌడ సంఘము యువత, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాజపేట మండలం కుర్రారం గ్రామంలో చిన్న మేడారం సమ్మక్క సారలమ్మల జాతరలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలు,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలిని ఎస్ ఎఫ్ ఏ ను సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ,శ్రీనివాస్ నగర్ కాలనీ కి చేందిన మంజుల(ఎస్ ఎఫ్ ఏ)జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలు ,స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగ ఆమెకు అవార్డు వచ్చింది.అవార్డు వచ్చిన సందర్భముగా ఎమ్మెల్యే ఆమెను సన్మానిచారు. అలాగే శ్రీనివాస నగర్ కాలనీ వారు అందరూకలిసి ఆమెకు రూ.5,000/-వేల రూపాయలను బహుమానంగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,సంబందిత జలమండలి అధికారులు ,కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ,సెక్రటరి నాగు ,రాంచందర్ గౌడ్ ,రహీమ్ ,షేర్ మణెమ్మ ,బాలరాజు ,శ్రీను తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి23) జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్ర ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో తొలుత ఎమర్జెన్సీ వార్డును సందర్శించారు. అక్కడి రోగులతో మాట్లాడారు వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా మందులు ఇస్తున్నారా ఎన్ని రోజులు నుండి ఆసుపత్రిలో ఉన్నారు ఇలాంటి తదితరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డులో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు వస్తారని, మెరుగైన సేవలు అందించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు వినియోగించుకొనేలా చూడాలని, ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం ఆర్థోపెడిక్ వార్డ్ మరియు ఇంటెన్సివ్ కేర్ ను సందర్శించి అక్కడ రోగుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్, లేబర్ రూములు, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు.సిబ్బంది యొక్క హాజరు బయోమెట్రిక్ రికార్డులను పరిశీలించిన ఆమె అలసత్వం వహించిన వైద్యులు మరియు సిబ్బంది పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నూరు శాతం ఉండాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి పనులు ఎంతవరకు జరిగినవి ఇంకా ఎంతవరకు జరగాల్సినవి సంబంధిత రికార్డులు పరిశీలించారు. ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు తో ఆసుపత్రి వెలుపల డ్రైనేజీ నిర్మాణం కు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. వారం రోజుల్లో ఆస్పత్రిలో ఉన్న పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆస్పత్రి ఏ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శిరీష, ఆసుపత్రి ఇంచార్జి సూపర్డెంట్ లక్ష్మణరావు, ఆర్ఎంఓ జిజిహెచ్ డాక్టర్ పుష్పలత, ఆర్ ఎం ఓ ఎం సి హెచ్ రామవరం డాక్టర్ వీరబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేందర్ ఆస్పత్రి అన్ని విభాగాల మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## తడ్కల్‌లో అఖండ హరినామ సప్తహ ముగింపు కార్యక్రమం




వాయిస్ టుడే ఫిబ్రవరి 23 :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో ఆకాండ హరినామా సప్తహ కార్యక్రమంలో గురువారం రోజు గాథ పారాయణం ముగింపు చేసారు. వారం రోజుల ఈ హరి భక్త పారాయణం వర్కరి సంప్రదాయంగా చేయటం జరిగింది.ప్రతి రోజు మహారాజ్ ల యొక్క కీర్తనలు చేస్తూ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రవచనకారులు భక్త జనులకు మంచి భక్తి భావనతో పాండురణుని దర్శనం చేసుకోవాలి అన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తడ్కల్ గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

## సమ్మక్క, సారలమ్మల పోరాటం స్ఫూర్తిదాయకం



### గ్రామాల్లో జాతర సందడి నెలకొంటోంది

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి23) నాటి రాచరిక పాలనపై వీర వనితలు సమ్మక్క, సారలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుఅన్నారు. కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని రామాటాకీస్ ఏరియా, గౌతంపూర్, 2 ఇంక్లైన్, గరీబపేట, లక్ష్మీ దేవిపల్లి, పులిగుండం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతర ప్రదేశాలను శుక్రవారం సందర్శించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జాతరల్లో మతసామరస్యం వెల్లివిరుస్తోందని, కులమతాలకతీతంగా ఉత్సవాల్లో పాల్గొని దేవతామూర్తుల గద్దెలు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. వ్యయప్రయాసలకోర్చి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రాణాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తున్న ఉత్సవ కమిటీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్, వి. మల్లికార్జున్ రావు, జి. వీరస్వామి, కంచర్ల జమలయ్య, ఎస్ కె. ఫహీమ్, నూనావత్ గోవిందు, గుగులోత్ నగేష్, తోట రాజు, అంకూస్, ఖయ్యూమ్, బిక్షపతి, ఉపేందర్, యు. హరీష్, సపావట్ రవి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాములి తదితరులు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాల మంజూరు

### – జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

కుమ్రంభీంఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి23,వాయిస్ టుడే : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాలు మంజూరు ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఏ. పి. డి. అర్క చరణ్ దాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కోవ హనుమంతరావు లతో కలిసి స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థితిగతులు, పురోగతిపై జిల్లాలోని ఏ. పి. ఎం.లు, సి. సి. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాల మంజూరు ద్వారా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్వయం సహాయక సంఘం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సమీక్షలు చేపట్టి సంబంధిత సంఘాల మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ఆయా సంఘాలలో నెలకొన్న సమస్యలను గుర్తించాలని తెలిపారు. ప్రతి సంఘం ఖాతాతో బ్యాంకు లింకేజీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని, ఆయా సంఘాలు గతంలో పొందిన రుణాలను తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత కలిగిన సంఘాలను గుర్తించి రుణ మంజూరు ద్వారా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు అధికారులు, ఏ. పి. ఎం. లు, సి. సి. లు సమన్వయంతో పని చేయాలని, స్త్రీ నిధి రుణాల రికవరీ ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా పూర్తి చేయాలని, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని, రుణాల రికవరీ, బ్యాంకు లింకేజీలలో వెనుకబడి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి పి ఎం లు రామకృష్ణ, అన్నాజీ, యశోద, యాదగిరి, జిల్లాలోని అన్ని మండలాల ఏ పి ఎం లు, సి సి లు పాల్గొన్నారు.



## ప్రజలకు మరింత చేరువయ్యేందుకు తనకు అసెంబ్లీలో ఛాంబర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరం

### – ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రజలకు మరింత చేరువై ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనకు అసెంబ్లీలో ఛాంబర్ ను ఏర్పాటు చేసినందుకు తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో రుణపడి ఉంటానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వ విప్పుగా తనకు ప్రత్యేక చాంబార్ ను కేటాయించడంతో చాంబర్లోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏ నమ్మకంతోనైతే తనకు ప్రభుత్వ విప్ గా తనను నియమించిందో,ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ,ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు, అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేద ఇంటికి చేర్చేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు, మా జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థానీ దాబాలో గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు




జక్రాన్ పల్లి మండలం లోని అర్గుల్ గ్రామం హైవే పక్కన గల చౌదరి రాజస్థాన్ ధాబాలో ముందస్తు సమాచారం మేరకు జక్రాన్ పల్లి పోలీసులు తనిఖీలు చేయగా, ఆ ఆ రాజస్థాన్ దాబా నడుపుతున్న వ్యక్తి అశోక్ అలియాస్ దల్లు తండ్రి మహేంద్రసింగ్ వయస్సు 26 సంవత్సరాలు, దమోరా గ్రామము, భూదా గూర్చి, జిల్లా జుంజున్, రాజస్థాన్ అనే వ్యక్తి వద్ద 210 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోను, నాలుగువేల రూపాయల నగదు సీజ్ చేయడం జరిగింది. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగింది. గ్రామాలలో గాని ఎవరైనా వ్యక్తులు లేదా ఏదైనా దాబా హొటల్లో గంజాయి అమ్ముతున్నారని పోలీసు వారికి సమాచారం తెలిపినచో ప్రజలు సమాచారం ఇచ్చినచో వారి వివరాలను గోప్యంగా ఉంచబడును.

## కాకరవాయిలో ఘనంగా మినీ మేడారం జాతర



తిరుమలాయపాలెం, వాయిస్ టుడే,ఫిబ్రవరి 23: తిరుమలయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే జాతర ఈసారి కూడా ఆలయ నిర్వాహకులు కొత్తపల్లి సరిత–మల్సూర్ దంపతులు ఘనంగా ఏర్పాటు చేసి జాతర నిర్వహించారు. ఈ జాతరకు ఆ గ్రామా పరిసర ప్రాంత ప్రజలు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.సమ్మక్క సారలమ్మ గద్దెల పైకి చేరడంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. భక్తులు అమ్మవార్లకు నిలువెత్తు బంగారం, పసుపు,కుంకుమ గాజులు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## బెల్లంపల్లి MLA గడ్డం వినోద్ ఆదేశాలతో చిన్న ధర్మారం గ్రామాన్ని సందర్శించిన సింగరేణి అధికారులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 2024 (వాయిస్ టుడే) : ఇంతకు ముందు కాసిపేట మండల సమస్యల విషయంలో గడ్డం వినోద్, కాసిపేట మండల MRO, కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ GMని కలిసి పలు సమస్యల పై వెంటనే సొల్యూషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. శుక్రవారం సింగరేణి అధికారులైనటువంటి ఏజెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్, కాసిపేట గని మేనేజర్, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు చిన్న ధర్మారం గ్రామ పంచాయతీని సందర్శించి వాటర్ సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కి సంబందించిన సమస్యలనులి MRO, మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ స్థానిక ప్రజలు అధికారులకు వివరించడం జరిగింది. వాళ్ళు వెంటనే దీనిని వాళ్ళ సర్వే డిపార్ట్మెంట్ ద్వారా పరిశిలించి వీలైనంత త్వరగా పనులన్నీ పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మైదాం రమేష్, గోలేటి స్వామి, షారుక్, శ్రవణ్, సురేష్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివదేహానికి నివాళుర్పించిన MLA గడ్డం వినోద్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 2024 (వాయిస్ టుడే) : శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివదేహానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాళు ర్పించారు. ఈ సందర్భంగా లాస్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుతున్నట్లు అలాగే ఆమె కుటుంబ సభ్యులందరికీ ధైర్యం చెప్పిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.



## అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పరామర్శించిన న్యాయవాదులు

ధర్మపురి : ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద నివాసం ఉంటున్న ధర్మపురి శాసన సభ్యుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ పట్టణ కేంద్రంలో గల స్థానిక యశోద ఆసుపత్రి యందు అడ్మిట్ అయి చికిత్స పోంది శుక్రవారం రోజు సాయంత్రం వేళలో ధర్మపురి లోని వారి నివాస గృహం లోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ బేత్తపు లక్ష్మణ్ లీగల్ సెల్ నియోజకవర్గ కన్వినర్ గడ్డం లింగా రెడ్డి న్యాయవాదులు రామడుగు రాజేష్ సంబరాజుల కార్తిక్ జాజాల రమేష్ వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వారిని అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, ధర్మపురి జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మపురి జగిత్యాల నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



## విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం బెల్లంపల్లిలో పర్యటించారు ఇందులో భాగంగా కిషన్ రెడ్డికి బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి మొదట కంట చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ లో జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని దేశ భవిష్యత్తు కోసం ఓటు వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి ఏ వ్యక్తి ప్రధాన మంత్రి అయితే దేశం అభివృద్ధి చెందుతుందో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందో, భవిష్యత్తు తరాలు ఉన్నతంగా జీవిస్తాయో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయాలని కోరారు. టిఆర్ఎస్ కాంగ్రెస్లో దేశానికి కానీ ఇటు రాష్ట్రానికి కానీ చేసిందేమీ లేదని వారికి ఓటు వేస్తే ఓటు నష్టపోయినట్లేనని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రామగుండంలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ అదే విధంగా ఎన్టిపిసి లో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీది అన్నారు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రధాని మోడీకి మరోసారి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## క్రీడాకారులను సత్కరించిన ఎస్పీ యోగేష్ గౌతమ్



మక్తల్ ఫిబ్రవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి: గత జనవరి 12 నుండి 14 వరకు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళ క్రీడలలో ఆర్. స్వప్న( గుర్లపల్లి) తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఇండియా జట్టులో స్థానం సంపాదించిన ఆర్. స్వప్నను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఈనెల 23న తన చాంబర్లో ఘనంగా సన్మానించి అభినందించినట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసి కూడా షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపుచున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును ఎస్పి, యోగేష్ గౌతమ్ అభినందించి సన్మానించారు. గత నెలలో విజయవాడలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలలో బంగారు పతకాలు సాధించిన జి .జస్వంత్ గౌడ్, (నేరేడు గాం) ఆర్. మోహన్( గురులపల్లి), శివాని( ఉట్కూర్), అలాగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనబోతున్న మధుప్రియ (మక్తల్) మల్లేశ్వరి (మక్తల్)అలాగే గత నెల విజయవాడలో జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న తిలక్సింగ్. ఏ. రంజిత్ కుమార్ లను కూడా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువాలతో సన్మానించి అభినందించారని బి.గోపాలం తెలిపారు. బి గోపాలం మాట్లాడుతూ నా 34 ఏళ్ల సర్వీసులో ఒక ఐపీఎస్ ఆఫీసర్ మంచి సమయం ఇచ్చి, క్రీడాకారులను సన్మానించిన గొప్ప వ్యక్తి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అని ఆయన తెలుపుతూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు బి.గోపాలం తెలిపారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

మక్తల్ ఫిబ్రవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి ప్రాథమిక పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్సవ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలను చక్కగా బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా రాజేశ్వరి, జిల్లా కలెక్టర్ గా కావేరి, జిల్లా విద్యాధికారిగా మనీషా, మండల విద్యాధికారిగా అనూష, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా చంద్రశేఖర్, సంతోష్, మురారి,శశిందర్ వీణ ,అక్షిత, రఘురాం,విజయ్ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిమాన్షు కుమార్, ఉపాధ్యాయ బృందం లక్ష్మీ నరసింహ చారి ,మురళీ ప్రసాద్ , రాజేష్ కుమార్, నర్సిములు ,పూజిత, జ్యోతి ఎస్తేర్, మల్లిక పాల్గొన్నారు.



## పాములపర్తిలో సీసీ రోడ్ పనులకు ముహూర్తం

ఫిబ్రవరి 23( వాయిస్ టుడే ప్రతినిధి ప్రతినిధి ) పాములపర్తి గ్రామంలో NRGS ఫండ్స్ నుండీ పలు అభివృధి కార్యక్రమలు చేయడం జరిగింది. నుతంగా కడుతున్న దుర్గమ్మ గుడ్డి ముందు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారకు మరియూ పండరి సర్ వల్ల ఇంటినుండి సర్కార్ బై వద్ద ఉన్న వాటర్ టాంక్ వారుకు సీసీ రోడ్ నిర్మాణం పనుల కు ముహూర్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తిర్మాల్ రెడ్డి పద్మ నర్సింహులు మార్కుక్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. తండా కనకయ గౌడ్, గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్, విలేజ్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ మరియు వర్డ్ మెంబెర్స్ నాగరాజు, మంగి కిషన్, చేకలి మల్లేష్, చంద్రం గౌడ్,సుధాకర్, మహేష్, రాజేయ్యా, నర్సింహులు, మల్లయ్య,గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## కంగ్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూన్న కే రమేష్ మృతి



కంగ్టి వాయిస్ టుడే ఫిబ్రవరి 23: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన కాపర్తి రమేష్ (59)మృతి చెందారు. కంగ్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గురువారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామంలో ఆయన మృతి తో విషాదఛాయలు కమ్ముకున్నాయి. గ్రామంలో ప్రతి ఒక్కరి పట్ల స్నేహ పూర్వకంగా ఉంటూ అందరి మధ్యలో నుండి వెళ్ళటం చాలా బాధాకరమైన విషయం అయన మృతి పట్ల మండల ప్రజలకు తీరని లోటు అని ఎంపిపి సంగీత వెంకటరెడ్డి, జడ్పిటిసి కోట లలిత ఆంజనేయులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్.ఎం.పి & పి.ఎం.పిల అసోసియేషన్ అధ్యక్షులుగా మహమ్మద్ అప్సర్, అధ్యక్షులుగా స్వర్గల శ్రీనివాస్



మెదక్ తూప్రాన్ ఫిబ్రవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆర్ఎంపీ & పి. ఏం. పి. ల అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి అసోసియేషన్ తూప్రాన్ మండల అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు డాక్టర్ మహమ్మద్ అఫ్సర్ ను అధ్యక్షునిగా అధ్యక్షులుగా డాక్టర్ స్వర్గల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగేష్ సుధాకర్, ఆంజనేయులు జాయింట్ సెక్రటరీ డాక్టర్ నరేష్, జనరల్ సెక్రటరీ డాక్టర్ రవి, కోశాధికారిగా చిరంజీవి, సలహాదారులుగా మహమ్మద్ హిజ్రా, వెంకట్, రవీందర్, బూమ్రాజ్ కార్యక సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం మహమ్మద్ అప్సర్ మాట్లాడుతూ నిరంతరం వైద్య సేవలో నిమగ్నమై ఉన్న మాకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని మేము సైతం పేదల పేద ప్రజలకు సేవ చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అతి తొందరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కలిసి మా సమస్యలు వివరిస్తామని , ఆర్ఎంపీ డాక్టర్స్ పేషెంట్లకు ఆపద వస్తే వైద్యం అర్ధరాత్రి సహాయ సహకారాలు అందించే వ్యక్తులని అందుకే ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లకు అంత గుర్తింపు వచ్చిందని మెదక్ జిల్లా వ్యాప్తంగా మా యూనియన్ నాయకులందరం కలిసికట్టుగా ఉండి ఐక్యతతో ఉందామని మన హక్కులను సాధించుకుందామని , ఐక్యమత్యమే మహాబలమని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# సీపీఎస్ విధానాన్నీ రద్దు చేయాలి

## రంగారెడ్డి జిల్లా సి పి యస్ అధ్యక్షులు తాహెర్ అలి



చేవెళ్ల...ఫిబ్రవరి 23(వాయిస్ టుడే) రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఐ.టి శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ ను కలిసి సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారూ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తరువాత నియామకం ఐన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాలపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తూ, ప్రజా పాలనలో క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక,ఆనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురి అవుతున్నారు. మరణించిన,పదవీ విరమణ పొందిన సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వెంటనే, సి పి ఎస్ విధానం రద్దుచేసి ఆయా కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సి పి ఎస్ విధానం రద్దు కోరుతూ తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం( తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయ్ యూనియన్) ఆద్వర్యంలో గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే మా సమస్యలు పరిష్కారిచకుండా ఉద్యోగులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అన్ని రాష్ట్రాల్లో సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసిన విషయం మీకు విదితమే. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నందు సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామి ఇవ్వడం జరిగింది కాబట్టి......

2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకం ఐన దాదాపు 2 లక్షల పైచిలుకు సి.పి.ఎస్ ఉద్యోగ కుటుంబాల ఆకాంక్ష మేరకు ఈ సమస్యను ఉద్యోగులు ఎదుర్కొంటున్న అత్యంత ఆవశ్యమైన సమస్యగా గుర్తించి ఈ విషయాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే రాబోయే ఎం పి ఎలక్షన్స్ లోపే పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు. మీ ప్రజాపాలనలో పాత పెన్షన్ పునరుద్ధరణ ప్రకటన కోసం 2 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, లింగమల్ల దర్శన్ గౌడ్, సురేందర్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, దొంతి రెడ్డి పంకజ్ రెడ్డి, భక్తవత్సల రవికిరణ్, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాహేర్ అలి, నల్గొండ జిల్లా కోశాధికారి అందుగుల విజయ్, నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ వల్లపుదాసు భూలక్ష్మి, జయశ్రీ సక్కుబాయి, విజయ్, రవికిరణ్, స్వర్ణలత,ఆంథోని,పద్మజ, చైతన్య ,పుష్ప సీతారాం వివిధ శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్ద ఏడిగి అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో సద్గురు బసవలింగ అవదూత మహారాజ్



వాయిస్ టుడే ఫిబ్రవరి 23: సంగారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎడిగి గ్రామంలో ఆకాండ హరినామా సప్తహ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి భక్తులను ఉద్దేశించి డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి & దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతూ...మనం సంపాదించిన దానిలో కొంత ఎ దేవునికైన ధానం చేయాలి. నీకు నచ్చిన గురు మాట వినాలి, జప తపం చేసుకోవాలి సాధు సత్పురుషుల సేవ చేసుకోవాలి దాన ధర్మం చేస్తే ఎ రూపంలోనైన మిమ్మల్ని కాపాడుతుంది. మానవ జీవితం చాలా విలువైనది. ఆ విలువైన జీవితాన్ని సమయాన్ని వృధా చేయకు. మనలో ఉన్న మంచిని ఏ విధంగా ఐనా సరే పది మందికి పంచు అలాగే...జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లిదండ్రుల తరువాత మనకు మొదట గురువే ప్రతేక్ష్య దైవ స్వరూపం. నీకన్నా తల్లితండ్రుల రుణం ఏం ఇచ్చి తీర్చుకోగలం కనీసం తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎడిగి పరిసరాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

## సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ దేవనాయకుల మఠ్రి వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తువులు ధరించి సేవాలాల్ చిత్రపటం వద్ద సంప్రదాయ పూజ భోగ్ బండర్ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య వీరితో పాటు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారాల మహిళలతో కలసి సాదాసీదాగా వారితో మాట్లాడుతూ కలసిబోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మల్లాపూర్ దేవానాయకుల మఠ్రి వద్ద జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే వేడుకలను ఆలయంలో జరుపు కోవాలన్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళం తో పాటు భూమి కేటాయింపుకు కృషి చేస్తానని తెలిపారు. సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని,గత ప్రభుత్వం బంజారాలు కోరిన సెలవును ప్రకటించలేదని,కానీ ఈ మన ప్రజల ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని అప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో బంజారాలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

పిట్లం: వాయిస్ టుడే, ఫిబ్రవరి 23: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బొల్లక్ పల్లి గ్రామంలో విజయోత్సవ సభ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే హనుమాన్ మందిరాన్ని దర్శించుకొని అనంతరం సభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ:- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పరిపాలన అద్భుతంగా సాగుతున్నదని అన్నారు.నియంత పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలనకు తెలంగాణ ప్రజలు శ్రీకారం చుట్టారు అని అన్నారు. గత పదిహేనేళ్లుగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అధికారంలో ఉండి జుక్కల్ నియోజకవర్గానికి చేసిందేమి లేదని మండిపడ్డారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజిలు కూడా లేవని స్కూల్ బిల్డింగ్స్ సరిగ్గా లేవని పంచాయితీ బిల్డింగ్స్ అసలే లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిజాంసాగర్ ఎంపీపీ దళితుబంధు పేరిట దళితుల దగ్గర డబ్బులు వసూళ్లు చేసి కోట్లకు పడగలెత్తాడని అటువంటి అవినీతి అరాచకం చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని తెలిపారు.వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం అయినప్పటికీ సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. ప్రాజెక్టుల విషయంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిగా సంబంధిత శాఖ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే పెండింగ్ లో ఉన్న లెండి, నాగమడుగు ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. బీజేపీ పార్టీ రాముడి సెంటిమెంట్ తో రాజకీయం చేస్తుందని, దేవుడిని అడ్డుపెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చేయబోయే పనుల గురించి ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతుందని అభివృద్దే మా ఎజెండా అని అన్నారు. మతాల పేరుతో ప్రజల మధ్య మంటలు రేపి రాజకీయ లబ్ది పొందాలనుకునే బీజేపీ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, వరంగల్ జిల్లా కన్వీనర్ నామిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, సిలువేరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

## లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



హైదరాబాదులోని లాయర్స్ పురం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నర్రి స్వామి కుర్మ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఉన్నటువంటి అనేకమైన సమస్యలను నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సరైన న్యాయం చేకూర్చాలని లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. సమస్యలను వీలైనంత త్వరగా నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం పరిష్కరించి తెలంగాణలో ఉన్నటువంటి న్యాయవ్యవస్థలో ఉన్న న్యాయవాదులు అందరికీ న్యాయం చేకూర్చే విధంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ , తెలంగాణ న్యాయవాదుల సమిత అధ్యక్షులు పద్మారావు ,బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్ యాదవ్, లాయర్స్ ఫోరం కార్యదర్శి సుదర్శన్ నేత సత్యనారాయణ మల్లేష్ మహేష్ బాబు అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.